

చిరుమల సమీర (544) | ఎన్. రాజ్యలక్ష్మి (524) | కె. జాన్ ఫ్రెడ్రిక్‌సన్ (518) | పి. స్నేహ (517) | నందమూడి సంధ్యారాణి (593) | సాహితి (584) | ఎల్. భార్గవి (591) | జ్ఞానేశ్వరి (582) | ఎన్. మహాలక్ష్మి (592) | ఉప్పాల నవ్యసుధ (591) | పృథ్వీ ధనుష్ (589) | కె. శ్యామ సాయిశ్రీ (589) | కోడూరి స్వేచ్ఛా మణి (589) | పొగడ దండ శ్రావణి (588) | గుత్తి మోహిత్ విజయ్ కుమార్ (587) | కట్టా హారిక (590) | కె. నాగసాయి చరణ్ తేజ (590) | యం. నాగస్రవంతి (586)

మెరిసిన పది విద్యార్థులు

● పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల సత్తా

కారంచేడు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. మండలంలోని కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాలలో 28 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో చిరుమల యోహోషువ (557) చిరుమల అబ్రహాం (554), చిరుమల సమీర (544) మార్కులు సాధించారు. ఎంఈఓలు ఎంవీ సత్యనారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు. కుంకలమర్రు ఉన్నత పాఠశాలలో 38 మందికి 23 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎన్. రాజ్యలక్ష్మి (524), కె. జాన్‌ఫ్రెడ్రిక్‌సన్ (518), పి. స్నేహ (517)లను హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు అభినందించారు. స్వర్ణ ఉన్నత పాఠశాలలో 23 మందికి 17 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆదిపూడి ఉన్నత పాఠశాల నుండి 8 మందికి ఏడుగురు పాస్ అయ్యారు.

సంతమాగులూరు(అద్దంకి): మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 692 మంది పరీక్షరాయగా వారిలో 638 మంది ఉత్తీర్ణులైనట్లు ఎఈవో కోటేశ్వరరావు తెలిపారు. వారిలో అడవి కుసుమాంజలి 584, హైమావతి, కె. శ్రీలమూల్య 586, వాసు దేవరెడ్డి, జి. వర్షా, ఎస్. భార్గవి 582, నాగ జాహ్నవి, ఆర్ఎన్ అన్షిత 581 మార్కులు సాధించారు.

చినగంజాం: పల్లెపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో, కొల్లాటి నీలిమ(547), రాసాని గోపిచంద్(539), కొల్లాటి రాజేంద్ర(509), చినగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సాహితి(584), బి. జ్ఞానేశ్వరి (582), బి. సమీర(572), కడవకుదురు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎం. యశస్విని(575), కె. యశ్వంత్ (569), బి. కావ్య(547) సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి బొల్లిముంత అజయ్‌బాబు తెలియజేశారు. పెదగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌కే షరీఫ్ (576),ఎం. హర్షిత (569), ఎం. రాజ్‌కుమార్ (565), రాజుబంగారుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏ. నాగవరలక్ష్మి(579), ఏ. పావని(554), ఎస్. శరణ్యారెడ్డి (548), అడివీధిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్వీ దీపిక (561), పి. శ్రీనాథ్ (560), కె. జయలక్ష్మి(529), కస్తూర్బా బాలికా విద్యాలయంలో పి. శృతి(580), కె. నందిని (566), కె. శిరీష (549), ప్రయివేట్ పాఠశాల సత్యం హైస్కూల్‌లో ఎస్ సంధ్యారాణి (593), కె. జాహ్నవి (588), ఎస్. రేవంత్ (587), జి. హరిత(587) సాధించారు.



జి. శేషసజ్జన ప్రియ (583) | ఎం. కావ్య (579) | సీహెచ్ రాజేష్‌బాబు (576) | శోభారాణి (582) | ఎన్. మహాలక్ష్మి (592) | గ్రేసీ కారుణ్య (586) | హిమబిందు (592) | నాగపద్మజ (581)

చెరుకూరు (కారంచేడు): స్థానిక ఎస్ఎస్ జెడ్పీ హైస్కూల్‌లో నెల్లూరి మహాలక్ష్మి (592), మద్దూరి కావ్య (579), సీహెచ్ రాజేష్‌బాబు (576) మార్కులు సాధించారు. ఉత్తీర్ణులైన వారిని పలువురు అభినందించారు.

యద్దనపూడి: గురుకుల పాఠశాల విద్యార్థిని శోభారాణి 582 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం, యద్దనపూడి ప్రాథమిక పాఠశాలకు చెందిన గుంజి శ్రీనాథ్ 580 మార్కులతో ద్వితీయ స్థానం, పూనూరు పాఠశాలకు చెందిన పల్లపు భార్గవి 574 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని ఎంఈఓలు సుబ్రమణ్యేశ్వరావు, గోపి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, దేవేంద్ర, ప్రమీల అభినందించారు.

మార్టూరు: ద్రోణాదుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎల్. భార్గవి 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించింది. వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ ఫౌజి యా తబ్సుమ్ 590 మార్కులతో ద్వితీయ స్థానం, కోలలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి. శ్రీ నాగ తేజ579 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచాడు.

వేటపాలెం: పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యు. నవ్య సుధ 591 మార్కులు, ధనుష్ 589, కె. శ్యామ సాయి శ్రీ 589, కె. స్వేచ్ఛామణి 589, పి. శ్రావణి 588, గుత్తి మోహిత్ 587,బండ్ల షణ్ముఖ ప్రియ 585, పేరక గీతిక 585, పేరిచెట్ల కనిష్క 578, సయ్యద్ సమ్రిన్ 576, గుంటూరు యామిని 576, దోగుపర్తి వర్షితకృష్ణ 574 మార్కులు సాధించారు. వీరిని పలువురు అభినందించారు.

జె.పంగులూరు: చందలూరు పాఠశాలకు చెందిన కట్టా హారిక 590 మార్కులు సాధించి మండలం టాపర్‌గా నిలిచారు. బూదవాడ పాఠశాలకు చెందిన బి. దివ్య 585, మురళీ కృష్ణసాయి 580, షేక్ సమీరా 574 మార్కులు సాధించారు. కొండమంజులూరు పాఠశాలకు చెందిన సుమన్ శ్రీ 578, వేధారి 578, భవ్యశ్రీ 577, పుజా 563 పంగులూరు పాఠశాల నుంచి క్రాంతి 565, వాసవి 555, అఖిల్ భాను 554, అలవలపాడు వెంకటేశ్వర్లు 534, చందలూరు పాఠశాల నుంచి మని దీపికా రెడ్డి 586, దీపికా రాణి 577 ముప్పవరం పాఠశాల నుంచి పుజితా 534, మార్కులు సాధించారు.

బల్లికురవ: కొప్పరపాడు ఉన్నత పాఠశాలలో కె. నాగసాయి చరణ్‌తేజ 590 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. యం. నాగ స్రవంతి 586, వైదన ఉన్నత పాఠశాలలో జి. శేష సజ్జన ప్రియ 583 సాధించారు.

పర్చూరు(చినగంజాం): పర్చూరు వైఆర్ హైస్కూల్‌లో నవీన్(510), కె. కార్తీక్ (486), ఎం. శ్యాంబ దేష్ (470), వీరన్నపాలెం హైస్కూల్‌లో దేవరకొండ శ్వేత(426) సాధించారు. ఏపీ ట్రిబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హైస్కూల్‌లో జె. సెంజువ్‌నాయక్‌హాల్ (484), జి. అభిలాష్(443), డి. విక్రం నాయక్ (430) సాధించారు. చెరుకూరు ఎస్ఎస్ జెడ్పీ హైస్కూల్‌లో ఎస్. మహాలక్ష్మి (592), ఎం. కావ్య(579), సీహెచ్ రాకేష్(576),

ఉప్పుటూరు జెడ్పీ హైస్కూల్‌లో ఎస్. నాగలిఖిత (563), ఎస్‌డీ షిరిన్ (548), ఎస్‌కే మస్తాన్‌బీ (501), అడుసుమల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఎం. అమూల్య(533), ఆర్. హర్షిత, వి. సౌమ్య (514), ఆర్. జయశ్రీ (498) సాధించారు.

బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో జె. గ్రేసీ కారుణ్య(586), యూ. దీపిక (585), జె. జయశ్రీ (583) ఏ. నవీన్ (510) సాధించారు.

చీరాల అర్బన్: ఈపూరుపాలెంలోని జెడ్పీ గరల్స్ ఉన్నత పాఠశాలకు చెందిన ఊట్ల హిమబిందు 592, ఏపీ మోడల్ స్కూల్ పి.వెంకటనాగ సాయిసంతోష్ 591, ఈపూరుపాలెంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పి.శశాంక్ 591, కస్తూర్బా మున్సిపల్ హైస్కూల్‌లో బి.అమరదీపిక, కె.శైలజ మాధురి 581 మార్కులు సాధించారు. వాడరేవులోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని జి.వెంకటలక్ష్మి 573, పేరాల ఏఆర్ఎం హైస్కూల్ విద్యార్థి ఆర్.సుసన్ 545, జాండ్రపేటలోని బీవీఅండ్ బీఎస్ హైస్కూల్ విద్యార్థి బి.శ్రీనివాసులు 571, ఎస్ఆర్‌పీఎం హైస్కూల్ విద్యార్థి కె.సంతోష్ తేజ 575, గవినివారిపాలెంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థి జి.సుష్మ 537 మార్కులు సాధించింది. అలాగే చీరాల పట్టణంలోని శ్రీగౌతమి స్కూల్ విద్యార్థి కుద్దూస్ 596 మార్కులు సాధించాడు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని స్కూల్ ఎండీ ఎం.వెంకటేశ్వర్లు అభినందించారు. అలానే విజ్ఞానభారతికి చెందిన మనోజ్ఞ, పి.దాక్షాయిని 593, పి.కమల్ 590 మార్కులు సాధించారు. డైరెక్టర్లు మేజర్ టి.రోశయ్య, టి.భూపేంద్ర, ఎం.బ్రహ్మయ్య, జి.సుబ్బారావు అభినందించారు.

ఇంకొల్లు(చినగంజాం): ఇంకొల్లు జెడ్పీ హైస్కూల్‌లో జి. నిషికాంత్ (575), జి. మానస (558), జి. కౌసల్య (534), పావులూరు జెడ్పీ హైస్కూల్‌లో అశ్విని(578), పి. లక్ష్మీప్రసన్న (575), పూసపాడు ఎస్‌కేపీవీఎస్ హైస్కూల్‌లో వి. లారమ్మ(515), బి. సంజన (459), ఇడుపులపాడు విద్యాపరిషత్ హైస్కూల్‌లో ఏజర్ల బాబు (550), గంగవరం ఎస్‌వీకే హైస్కూల్‌లో డి. నాగపద్మజ (581), కె. రమ్య (557) సాధించారు.



చినగంజాం: సంధ్యారాణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు



596 మార్కులు సాధించిన కుద్దూస్‌ని అభినందిస్తున్న స్కూల్ ఎండీ వెంకటేశ్వర్లు



582 మార్కులు సాధించిన జయలక్ష్మిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అద్దంకి రూరల్: తోట జయలక్ష్మి సంతమాగులూరు మండలంలోని కుందుర్రు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి పరీక్షలు రాసింది. బుధవారం వెలువడిన పరీక్ష ఫలితాల్లో 582 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



మార్టూరు: షేక్ ఫాజియా తబ్సుమ్ కు మిఠాయిలు తినిపిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయులు



పందిళ్లపల్లి హైస్కూల్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు



బల్లికురవ: చరణ్‌తేజను అభినందిస్తున్న దృశ్యం



591 మార్కులు సాధించిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు



పదో తరగతి ఫలితాలలో 592 మార్కులతో పాటు ఉత్తమ ప్రతిభ చూపిన జెడ్పీ గరల్స్ హైస్కూల్ విద్యార్థులు



కొడవలివారిపాలెంలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

క్లుప్తంగా

ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే



కారంచేడులో ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్‌లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

కారంచేడు: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా గ్రాడ్యుయేషన్ నిర్వహించడం అభినందనీయమని ఎంఈఓ ఎంవీ సత్యన్నారాయణ అన్నారు. బుధవారం ఈ ఏడాది చివరి వర్కింగ్ డే కావడంతో మండల కేంద్రమైన కారంచేడు ఎన్‌టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్‌కు హాజరయ్యారు. 5వ తరగతి పూర్తి చేసుకొని 6వ తరగతిలోకి వెళ్ళనున్న చిన్నారులకు ఆయన గ్రాడ్యుయేషన్ నిర్వహించి బహుమతులు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.హెచ్‌ఎం రావి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నాగులుప్పలపాడు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహాలక్ష్మి తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉండి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలని తహసీల్దార్ డి.మంజునాధరెడ్డి, ఎంఈఓ జె.ప్రసాదరావు అన్నారు. మండలంలోని ఉప్పలపాడు ఎంపీయూపీ పాఠశాల వార్షికోత్సవం బుధవారం పాఠశాల హెచ్‌ఎం ఖాజారహంతుల్లా అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహసీల్దార్, ఎంఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యయొక్క ఆవశ్యతను గుర్తెరిగి పిల్లలకు కూడా విద్య ఆవశ్యకతను తెలిపి వారిని పాఠశాలలు పంపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంపీటీసీ బి.వెంగయ్య, చెరుకుపల్లి వెంకటరెడ్డి, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, శ్రీరామ పద్మావతి, యన్.సి.మాలకొండయ్య, షేక్.రజ్జబ్‌బాషా, ఎస్ఎంసీ చైర్మన్ మౌలాలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షేక్స్‌పియర్ రచనలు శాశ్వతం



మాట్లాడుతున్న సత్రం మల్లేశ్వరరావు

వేటపాలెం: విలియం షేక్స్‌పియర్ రచనలు వందల ఏళ్లు గడిచినప్పటికీ అవి సమాజంలో ఇప్పటికీ శాశ్వతంగా నిలిచి పోయాయని విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సారస్వత నికేతనం గ్రంథాలయం ప్రాంగణలో షేక్స్పిరియస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన 461 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్వీనర్ గొల్లపూడి సీతారాం మాట్లాడుతూ వేటపాలెంలో క్లబ్ స్థాపించి 55 సంవత్సరాలు అయిందని తెలిపారు. ఆయన రాసిన ఆనాటి రచనల్లో రోమియో జూలియట్, హేమ్‌లేట్ గొప్ప పేరు తేచ్చి పెట్టాయన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. విశ్రాంత ఆర్‌జేడీ స్వర్ణ ప్రయా గరావు, ఆవుల పున్నయ్య, రాజు పాలెం పద్మావతి, కొసనం నాగమాంబ, చల్లా వాసుదేవమూర్తి, పల్లపోలు లోహియా, బందా కృష్ణశక్తిధర్ పాల్గొన్నారు.

రాతి ముఖ మండప నిర్మాణానికి విరాళం



ఏసీకి విరాళం అందజేస్తున్న దాతలు

అద్దంకి: మండలంలోని శింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన రాతి ముఖ మండప నిర్మాణానికి దాతలు విరివిగా విరాళాలు ఇస్తున్నారు. దానిలో భాగంగా బుధవారం జె. పంగులూరు మండలంలోని కశ్యాపురం గ్రామానికి చెందిన చల్లగుండ్ల రాఘవయ్య చౌదరి జ్ఞాపకార్థం ఆయన భార్య విజయ్‌కుమారి, కుమారులు నరేంద్ర కుమార్, కిషోర్ రాతి ముఖ మంటప నిర్మాణానికి రూ.1,00,116 విరాళంగా ఏసీ తిమ్మనాయుడికి అందజేశారు.

స్త్రీ నిధి లక్ష్యాన్ని పూర్తి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఇంకొల్లు(చినగంజాం): మండల సమాఖ్యకు ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన స్త్రీనిధి లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో బుధవారం మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఏపీఎం అనురాధ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇంకొల్లు మండలానికి 2385 మంది సభ్యులకు జీవనోపాధులను కల్పించాలన్నారు. రూ. 9 కోట్లు లక్ష్యంగా నిర్దేశించారన్నారు. ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు తెలియజేశారు. సైకో సోషల్ కౌన్సిలర్ ఆర్ బేబీ, పారాలీగల్ పర్సనల్ శిరీష, అధ్యక్షులు, సీసీలు హాజరయ్యారు.

పార్టీ పదవులు స్వీకరించిన వారికి అభినందనలు



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల కమిటీల నాయకులు

చీమకుర్తి రూరల్: వైఎస్సార్ సీపీ మండల కమిటీలో పదవులకు ఎంపికైన వారిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అభినందించారు. పార్టీ రైతు విభాగం మండలాధ్యక్షునిగా నల్లూరి రామచంద్రరావు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా కత్తి రమణారెడ్డి, మండల జనరల్ సెక్రటరీగా పిన్నిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సుంకర శ్రీనివాసరావు, కొల్లూరి శివన్నారాయణ ఎంపికవగా, బుధవారం సాయంత్రం చీమకుర్తిలోని బూచేపల్లి నివాసంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మను మర్యాదపూరకంగా కలిశారు. శాలువాలు, పూలమాలలతో వారిని సత్కరించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు దక్కుతాయని, గుర్తింపు ఉంటుందని బూచేపల్లి తెలిపారు.

వేలంలో 636 బేళ్లు కొనుగోలు



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన వేలంలో 636 బేళ్లు కొనుగోలు చేసినట్లు వేల నిర్వహణాధికారి జి. సునీల్‌కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని చవటపాలెం, దాదానాయుడుపాలెం, రామాయపాలెం, కొండపి, దాసిరెడ్డిపాలెం, పోలిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 813 బేళ్లను వేలానికి తీసుకురాగా 636 బేళ్లను కొనుగోలు చేసి 117 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.225, సరాసరి రూ.258.47పలికింది. వేలంలో 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 15 గొర్రెల మృతి

తర్లుపాడు: కుక్కల దాడిలో 15 గొర్రెల మృతి చెందాయి. ఈ సంఘటన మండలంలోని గానుగొపెంటలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. బాధితుడు అమ్మనబ్రోలు శ్రీను తెలిపిన వివరాల మేరకు..గ్రామ శివారులోని దొడ్లో మధ్యాహ్నం సమయంలో గొర్రెలను తోలి ఇంటికివచ్చిన సమయంలో కుక్కలు దాడి చేసి చంపినట్లు తెలిపారు. సుమారు రూ.1.20 లక్షల నష్టం జరిగినట్లు వివరించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కాగా గ్రామంలో గత నెలలో కూడా కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందాయి. గ్రామంలో ఎక్కువగా గొర్రెలు పెంచుకుంటూ పలువురు జీవనాధారం సాగిస్తున్నారు. పంచాయతీ, వెటర్నరీ అధికారులు జోక్యం చేసుకుని కుక్కల బెడద నుంచి విముక్తి కలిగించాలని సర్పంచ్ పుచ్చకాయల బాలయ్య కోరారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించండి



మాట్లాడుతున్న పీడీ రాధామాధవి

వేటపాలెం: చిన్నారులను అంగన్‌వాడీ బడుల్లో చేర్పించడానికి తల్లిదండ్రులకు, కార్యకర్తలు అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ పీడీ డి. రాధామాధవి అన్నారు. స్థానిక మండలం పరిషత్ కార్యాలయాల ప్రాంగణలో వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశం బుధవారం నిర్వహించారు. కార్యకర్త, ఆయాలు పర్యటించి చిన్న పిల్లలను గుర్తించి వారిని అంగన్‌వాడీ స్కూల్‌లో చేర్పించే విధింగా చూడాలని తెలిపారు. కాన్వెంటులకు వెళ్ల కుండా వారి తల్లిదండ్రులకు అంగన్‌వాడీ స్కూల్ విశిష్టతలను గుర్చి వివరించాలని తెలిపారు. 5 సంవత్సరాలు దాటిన పిల్లలను స్కూల్స్ లోకి చేర్చే విధంగా చూడాలన్నారు. బాలింతలకు, గర్భిణులకు సకాలంలో పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆట పాటలతో చిన్నారులకు విద్య బోధిస్తూ సక్రమంగా వారు బడికి వచ్చేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని గుర్తుచేశారు. కిశోర బాలికలను గుర్తించి వాకి పౌష్టికారం అందేలా చూడాలన్నారు. సూపర్‌వైజర్స్ ఎస్. పుష్పవల్లి, డి. కవిత, ఎస్. లీలావతి పాల్గొన్నారు.

ఉగ్రవాద కాల్పులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



చినగంజాం రంగా సెంటర్ వద్ద నిరసన తెలుపుతున్న ప్రజలు, నాయకులు

చినగంజాం: జమ్మూ, కాశ్మీర్‌లోని పహల్‌గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదుల జరిపిన దాడులను నిరసిస్తూ బుధవారం రాత్రి చినగంజాంలోని రంగా సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల జనసేన అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దాడిలో హతమైన పర్యాటకులకు సంతాపం తెలియపరుస్తూ బంధువులకు సానుభూతి ప్రకటించారు.

స్వీపర్లకు దుస్తుల పంపిణీ

సంతనూతలపాడు: సంతనూతలపాడు ఒకటో సచివాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిధిలోని పనిచేస్తున్న 30 మంది స్వీపర్లకు దుస్తులు, సబ్బులు, కొబ్బరినూనె బాటిళ్లను స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఎస్.ప్రతాప్‌కుమార్ పంపిణీ చేశారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వై.మణి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం చైత్ర మాసం శథభిషం నక్షత్రం ఏకాదశి తిథి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ తిమ్మనాయుడు బుధవారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసి వేస్తారు.